DB14-2-3-TE

# మీ విశ్వాసము గురించి ప్రపంచము అడిగే ప్రశ్నలు- కార్యక్రమం 3.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** ఈరోజు జాన్ ఆంకెర్ బర్గ్ షోలో హైస్కూలు రోజుల్లో సంఘారాధనలకు క్రమంగా హాజరయ్యే యువతలో 70 శాతం కాలేజీకి లేక యూనివర్సిటీకి వెళ్లినప్పుడు క్రైస్తవ విశ్వాసంలోంచి వెనక్కి జారిపోతున్నారని, గణాంకాలు స్పష్టంగా తెలుపుతున్నాయి. విశ్వాసంలో పెరిగిన వీరు దాన్ని ఎందుకు వదిలివేస్తున్నారు? యూనివర్సిటీలో చేరగానే తాము యిప్పుడు సండేస్కూల్లో లేమనే సంగతిని విద్యార్థులు వెంటనే గ్రహిస్తారు. యేసు ఎవరనే విషయాన్ని, క్రైస్తవ్యం ఎలా ప్రారంభమయిందనే అంశాన్ని ప్రొఫెసర్లు ప్రశ్నిస్తుంటారు. యేసు మృతుల్లోంచి లేచాడని ఎలానమ్మడం? బైబిలు ఎలా రూపొందింది? బైబిల్లోని సమాచారాన్ని మనం నమ్మవచ్చునా?

జ్ఞానయుక్తమైన అనుమానాల వలన తమ విశ్వాసాన్ని వదిలి వేశామని 32 శాతం క్రైస్తవ విద్యార్థులన్నారు. విశ్వసించడంపైన వారినిప్పుడు నమ్మకం కలగడం లేదు. జవాబు చెప్పలేని ప్రశ్నలు చాలా ఎక్కువగా ఉన్నాయని వారు తలుస్తున్నారు.

యేసు నిజమైన దేవుని కుమారుడని తాము నమ్మడం లేదని 63 శాతం యువక్రైస్తవులన్నారు.

యేసు పునరుత్థానుడయ్యాడని తాము నమ్మమని 51 శాతం ప్రజలన్నారు.

68 శాతం పరిశుద్ధాత్మ ఉన్నాడని నమ్మమని చెప్పారు.

కేవలం 33 శాతం, తాము పెద్దైన తర్వాత తమ జీవితాల్లో చర్చికి ముఖ్యత్వం ఉంటుందన్నారు.

ఐతే ఈ ఆలోచనల్ని మార్చగలము. క్రైస్తవేత్తర యూనివర్సిటీలో చేరినప్పుడు నా మనసులోని విశ్వాసాలన్ని సవాలు చేయబడిన సంఘటన నాకు గుర్తున్నది. కనుక, విశ్వాసంలోంచి పడిపోకుండా ఉండేందుకు మీ

బిడ్డలు యూనివర్సిటీలో చెరక ముందు నేర్చుకో వలసిన సంగతులని, ఈ కార్యక్రమంకు పేరు పెట్టాను. ఈ కార్యక్రమం కేవలం విద్యార్థులకే కాదు, క్రైస్తవేత్తరులతో కలిసి ఉన్న ప్రతీ క్రైస్తవునికీ అవసరం.

ఈనాటి అంశాన్ని చర్చించే అతిథి డా. డారైల్ బోక్ ఈయన నేడు దేశంలో యేసు చరిత్రను బోదించే పండితులలో ముఖ్యుడు, ప్రపంచ వ్యాప్తంగా లోకా సువార్తను అపోస్తలుల కార్యాలను బోధించే పండితుల్లో ఒకరు. డల్లాస్ థియోలాజికలు సెమినరీలో కొత్తనిబంధన అధ్యయనాలను బోధించే సీనియరు ప్రొఫెసరు. 30 పుస్తకాలను రచించారు. ABC, CNN, FOX, Discovery చానళ్లలో ప్రసంగించారు. ఈ జాన్ ఆంకేర్ బర్గ్ ప్రత్యేక కార్యక్రమంలో కలుసుకొమ్మని ఆహ్వానిస్తున్నాము.

****

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** మా కార్యక్రమానికి స్వాగతం. మీ విద్యార్థులు, మీ కుమారులు, కుమార్తెలు యూనివర్సిటీలో చేరినప్పుడు అక్కడ వారికి యేసును గురించి, బైబిలును గురించి ఏమి నేర్పిస్తారనే అంశాన్ని చేర్చిస్తున్నాం. నేడు మనమొక ఆసక్తికరమైన అంశాన్ని గమనించ బోతున్నాము. యేసు సిలువ వేయబడి సమాధి చేయబడటం యెరూషలేము ప్రజలు చూచినా తరువాత యేసు శరీరం ఏమయ్యింది? దీన్ని గమనించండి. యేసు సిలువపై శ్రమపడటాన్ని అనేకులు చూశారు. ఆయన చేసిన పనులను గురించి విన్నారు. మూడేళ్ళుగా ఆయన చేసిన అద్భుతకార్యాల్ని గురించి కొంత వరకు తెలుసుకున్నారు. ఇప్పుడు ఆయన సిలువ శిక్షతోటి మరణించాడు. ఆయన ప్రకల్లో బల్లాన్ని గుచ్చారు. సిలువపై నుండిదించి సమాధి చేశారు.

ఇప్పుడు మూడు రోజుల తర్వాత, ఆదివారం ఉదయం శుక్రవారం రాత్రినుండి ఆదివారం ఉదయం వరకు - శిష్యులు యేసును సజీవునిగా చూశారనే వదంతులు వస్తున్నాయి. ఇది కుదరదన్నారు. మీరు ఆ కాలంలో యెరూషలేములో నివసిస్తున్నట్లైతే - యేసు సమాధి చేశారని తెలిసిన మీరు, యేసు నిజంగానే సమాధిలో నుండి లేచి శిష్యులకు కనిపించాడని ప్రజలు చెబుతున్న మాటను నమ్మారు. అప్పుడు మీరేం చేస్తారు? మీరు ఈ మాట చెబుతారేమో - సమాధి వద్ద కెళదాం. శరీరంలోపల ఉన్నదేమో వతుకుదాం.

డారైల్, యేసుక్రీస్తు శరీరం ఏమయ్యిందని మనం చర్చిస్తున్నప్పుడు, మర్యాదగా సమాధి చేశారని తెలుసు. ఆయన్ను సమాధిలో ఉంచారు. మూడవ దినాన ఆయన్ను సజీవునిగా చూశామని శిష్యులన్నారు వారికాయన కనపడ్డాడు, అనేకులకు ఆయన 40 రోజులు కనిపించాడు. పునరుత్థానం జరగలేదని నాస్తికులు చెబుతుండగా, శూన్య సమాధి విషయంలో వారు యేమని చెబుతారు?

**డా. డారెల్ బోక్:** చూడండి వారిక్కడ యేమని చెబుతున్నారంటే, శిష్యులకు కలిగిన ఏదో అనుభవాన్ని బట్టి, యేసు విషయంలో ఒక అద్భుతం జరిగిందని, శిష్యులు మానసికమైన ఏదో భ్రమలో పడిపోయారని, ఇలాంటి ఏదో ఒత్తిడికి గురై ఇలా తలంచారని ఆ నాస్తికులు చెబుతున్నారు. వారి వాదం ఆ విధంగా ఉన్నది. ఇక్కడ ఆసక్తికరమైన అంశమేమిటంటే, శిష్యులు మారడానికి దొరికిన సాక్ష్యం ఆ కాలంలో ప్రారంభమైన క్రైస్తవ అధ్యాయం, ఈ శిష్యులు విశ్వసించిన దానికొరకు మరణానికైనా వారు సిద్ధపడటం, దుఃఖంలో మునిగి పోయి స్థితి నుండి ఇలా ధైర్యం తెచ్చుకున్నారంటే, వారిలో జరిగిన మార్పుకు ఏదో ముఖ్యమైన కారణం ఉంది ఉండాలి. కనుక, ఇక్కడ ఏదో తప్పక జరిగి ఉండాలి రెండు కారణాలను మాత్రం చెప్పగలం పునరుత్థానం జరిగి ఉండాలి. లేదా యేసు శిష్యులు, ఇది నిజంగానే జరిగిందని, మనసులో తీర్మానించుకుని యుండాలి. ఐతే ఈ వివరణలో ప్రజలు అంగీకరించని విదంగా ఒక సమస్య ఉన్నది. ఒక్క వ్యక్తికి మాత్రం ఈ అనుభవం కలిగి అతడు దుఃఖంనుండి వెలుపలికి వచ్చి ఉండవచ్చు అందరికీ ఇదే అనుభవం కలిగి ఉంటుందనడం నమ్మశక్యంగా లేదు. కనుక ఇంత మందికి ఒకే సమయంలో ఒకే అనుభవం కలిగిందంటే, యేసు పునరుత్థాన మనేది నిజమే అయ్యుండవచ్చు.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** ఊ, తరగతిలో వారికి ఏం చేబుతారంటే, సమాధిలో ఎవరూ లేరని చెబుతే, దానికి కారణాల్ని కూడా చెప్పాలి. శూన్యసమాధికి కారణాలు చెప్పాలి. యేసు నిజంగానే మృతులలోంచి లేచి శిష్యులకు కనిపించాడని వారు చెప్పక పోతే, అక్కడ యేసు క్రీస్తు సమాధి శూన్యంగా ఎందుకున్నది? యేసు శరీరాన్ని దొంగిలించారని అనేకులు చెబుతున్నారు. దానిలో ఏం లోపమున్నది?

**డా. డారెల్ బోక్:** శరీరాన్ని దొంగిలించారంటే కావలి వారు ఏం చేస్తునారో చెప్పాలి. ఎవరు దొంగిలించారో చెప్పాలి. ఎక్కడికి తీసుకెళ్లారు, ఎందుకు దొంగిలించారు? శరీరాన్ని దొంగిలించినది శిష్యులే ఐతే, దానికి అర్థమే లేదు. ఎందుకంటే, "మేము యేసు శవాన్ని దొంగిలించాం, ఐతే దొంగిలించలేదని చెబుతూ చావడానికైనా సిద్ధమే" అని వారు చెప్పారు. అది పనికిరాదు. కనుక శవం దొంగిలించబడిందని చెబితే దాన్లో చాలా సమస్యలున్నాయి.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** మంచిది. మీరు యేసును గురించిన ABC, NBC, CBS కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఇటీవల మనం కుటుంభము గురించిన ఒక కార్యక్రమం చూశాం. శవాన్ని ఆ సమాధిలో ఉంచారని కొందరంటున్నారు. ప్రజలింకా శవాన్ని వెతుకుతున్నారని తెలుస్తుంది.

**డా. డారెల్ బోక్:** నిజమే. కుటుంబం గురించిన మరో అంశం - యేసును కుటుంభ సమాధిలో పెట్టడం కుదరదు. ఎందుకంటే నేరస్తునిగా మరణించిన వ్యక్తిని కుటుంభ సమాధిలో పాతి పెట్టకూడదు. యూదుల మద్య ఈ నిబంధన ఉన్నది. కనుక యేసును మర్యాదగా పాతిపెట్టారంటే ఆయనను ఒకే సమాధిలో పాతిపెట్టారన్నమాట. శవాన్ని ప్రక్కన పారవేయలేదు. ఐతే ఒక రకంగా ఇది అమర్యాదే, ఎందుకంటే అందరిలా కాకుండా అయన శవాన్ని సమాధిలో పెట్టేందుకు వారికి అనుమతి లభించలేదు.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** ఔను. ఐతే, ఇప్పటికీ ప్రజలు ఆయన సమాధి కోసం వెతుకుతున్నారు.

**డా. డారెల్ బోక్:** ఔను నిజమే! వెతుకుతూ ఉండాల్సిందే.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** ఔను, అంతేకాకుండా మృతులలోనుండి లేచిన యేసు క్రీస్తును వారు చూచారుగనుక సమాధిలో ఎవ్వరూ లేరని, సమాధి శూన్యంగా ఉన్నాడని మనము విద్యార్థులకు చెప్పవచ్చును.

**డా. డారెల్ బోక్:** ఊ. ఇది నిజంగా చాలా ముఖ్యాంశం ఇక్కడ నేను కొంచం వెనకేల్లాలి. ఎందుకంటే, యేసు సమాధి గురించి మాట్లాడుతున్న విమర్శకులు, మొదటి సువార్త అని పండితులు తలుస్తున్న మార్కు సువార్తను చూపిస్తారు. మార్కు, సమాధి అంశాన్ని 16:8 లో ఒక్క సారిగా ముగిస్తున్నాడు. మార్కు ముగించిన విధానం గురించి పలు చర్చలున్నాయి. సమాధిలో ఎవ్వరూ లేరని దూత చెప్పగా విని స్త్రీలు భయపడిపోయారు. ఇక్కడ ఆ అంశం ముగుస్తున్నది. మర్మగర్భితమైన కధనాలను మొదట వ్రాసినది హాలీవుడ్ కాదు. ఇక్కడ మార్కు అలంటి కథనాలను చెబుతున్నాడు. అతడే పునరుత్థానం గురించి ప్రకటించాడు. చివరిగా, ఇప్పుడు మీరేంచెబుతున్నారంటూ తన సువార్తను ముగిస్తున్నాడు. సమాధి శూన్యంగా ఉన్నది. శరీరం దొరకలేదు ఇప్పుడు మీరేం చెయ్యబోతున్నారు?

ఐతే దీని అర్థమేమిటంటే, యేసు కనపడిన కథనాలు లేవు. మత్తయి, లూకా, యోహాను సువార్తలలో ఉన్నట్లుగా శూన్య సమాధిని శిష్యులు చూసినట్లుగా లేదు. కనుక నాస్తికుడు ఏమంటాడంటే, "చూశారా, శిష్యులు యేసు సమాధిని చూసారనే సంగతి పూర్తిగా కట్టుకథే. యేసు కనపడడ మంతా కట్టుకథయే అవి తర్వాత వచ్చాయి". మేము ముందే చెప్పిన విరామ కాలంలో ఇలాంటి కట్టుకథలన్ని పుట్టుకు వచ్చాయి. దీంతోటి శూన్య సమాధిని కొట్టిపారెయ్యాలనుకుంటారు. సమస్య ఏమంటే, శూన్య సమాధి అక్కడ ఉన్నది. యెరూషలేము పట్టణంలో జరిగే బొదలకన్నిటికీ శూన్య సమదియే ఆధారం. సూన్య సమాధి లేకుంటే అక్కడికి చేరుకోలేరు. కనుక సూన్య సమాధి పారంపర్యం కోసం మార్కు, లూకా, మత్తయి, యోహానులు ఉండవలసిన పనిలేదు. ఆది సంఘపు బోధలోనే ఆ సంగతులు ఉన్నాయి.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** మరి, డార్రెల్, బైబిలు సువార్తలు వ్రాయబడక ముందు అపోస్తలుడైన పౌలు క్రీస్తు శకం 55లో కొరిందీయులకు ఒక పత్రిక వ్రాసాడు. అతడు క్రీస్తు శకం 50లో ఆ విషయాలను బోధించాడు. చాలా వెనక్కు వెళ్లి అకాలంలో జరిగిన సంగతులను గురించి వారికి బాధిస్తున్నాడు. వారితో చెబుతూ, "నాకియ్యబడిన ఉప్దేశమును మొదట మీకు అప్పగించితిని. లేఖనముల ప్రకారము క్రీస్తు మన పాపముల కొరకు మృతిపొందెను. సమాధి చేయబడి మూడవ దినమున లేపబడెను. అటు తర్వాత అయన కేఫాకును, పండ్రెండుగురికిని, ఐదు వందల మందికి, యాకోబుకు, చివరిగా పౌలుకు కనబడెను". ఆయన సమాధి చేయబడి లేచాడని చెబుతున్నాడు. అనగా మృతుల్లోంచి లేచాడు. అది శూన్య సమాధి. డి నిజం కాకుంటే పౌలు అలా చెప్పడు.

**డా. డారెల్ బోక్:** శరీరం సమాధిలో ఉంటె, శిష్యులకు ఎలా కనబడి యుంటాడు? ముఖ్యంగా, ఇలాంటి అంశంతోనే మనం వ్యవహరిస్తున్నాము. కనుక, యేసు లేచి కనిపించాడు. ఆయన శరీరంతోటి కనిపించాడని వ్రాయబడి ఉన్నది. అవి దర్శనాలు కావు. అవి ప్రజలు మనసులో ఊహించు కున్నవి కావు. ఆయన ప్రజలతో భోజనం చేసాడని కూడా వ్రాసి ఉంది.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** సరే, మరో అంశాన్ని చూదాం. మీకు భ్రమలు దర్శనాలు కలిగాయి. సరే, ఈ రెండిటికీ మద్య కొద్దిగా వ్యత్యాసం ఉన్నది. అంతే కాక ఇది ఎలాంటి పునరుత్థానమనే ప్రశ్న ఉన్నది. ఇది ఆత్మ ప్రకారమా లేక ఆయన శరీరంతోటి సమాధిలోనుండి లేచాడా? మొదట దీన్ని చూద్దాము. శిష్యులకు మతి భ్రమ కలిగి, యేసు మృతులలోంచి లేచాడని వారు పొరబడినారని ఎందుకు అనుకోకూడదు?

**డా. డారెల్ బోక్:** ఇక్కడ అనేకులకు ఒకేసారి, ఒకేరకం మతి భ్రమ కలుగుతున్నది - మొదటి కొరింథీ పత్రికలో ఒకేసారి ఐదు వందల మందికి మతి భ్రమ - తర్వాత యేసు పన్నెండు మందికి ఒకేసారి కనబడ్డాడు. పెద్ద గుంపులకు మతిభ్రమ. ఐతే సాధారణంగా, ఏదైనా మాదకద్రవ్యం తీసుకుంటే గాని అందరికీ ఒకేసారి మతి భ్రమ కలుగదు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** ఐనా ఇది మొదటి వాదం. మీరు టాహితికి వెళ్ళినట్లు కలగని, భార్యను నిద్రలేపి, "నువ్వు కలలో నాతోటి టాహితికి రమ్మనడం" వంటిది, కలలో ఇద్దరూ ఒకేసారి అక్కడికి వెళ్ళలేరు.

ఇద్దరికీ వేర్వేరు కలలుంటాయి.

**డా. డారెల్ బోక్:** మీరన్నది నిజం. కలలో ఇలాంటి సంగతులు ఎన్నడూ జరగవు. ఇక్కడ, అనేకులు ఒకేసారి ఆయనను చూశామని సాక్ష్యమిస్తున్నందున, అందరికీ మతి భ్రమ కలిగిందనడంలో సమస్య వస్తున్నది.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** సరే మంచిది దానిని వదిలేద్దాం. ఇక్కడ రెండు రకాల దర్శనాలున్నా యంటున్నారు.

**డా. డారెల్ బోక్:** ఔను. దర్శనాలున్నా యనే వివరణ నిజంగా మనసుపై ఆధారపది ఉంటుంది. వారు ఏదో దర్శనాన్ని చూసారు మరణించిన యేసు కనిపించినట్లు ఊహించుకున్నారన్నారు. దీన్ని నేను అర్థం చేసుకోగలను. మా అమ్మ ఆమె చిన్నవయసులోనే చనిపోయినది. మరణం తర్వాత కూడా కొన్ని చోట్ల ఆమె ఉన్నట్లుగా నాకు కనిపిస్తుండేది, ఆమె స్వరం వినిపించినట్లు అనిపించేది. నాస్తికులు యేసు కనబడటాన్ని దీనితో పోలుస్తుంటారు. నేను దీన్ని అర్థంచేసుకోగలను. ఎందుకంటే నేను న సోదరితో ఈ అనిభావాన్ని పలుమార్లు చర్చించాను.

శిష్యులు దుఃఖంతో ఉన్నారు. అంతేకాక మరొక రకంగా అలోచించి చూస్తే, వారి జీవితంలో ఉన్న ఒక వ్యక్తి యొక్క సన్నిధి ఇక్కడ కనిపిస్తుంది మీ వీధిలో ఉన్న పరిచయస్తునితో గతోమలో నాకు ఆ అనుభవం కలుగలేదు. చనిపోయింది - మా అమ్మ, జీవితంలో నాతో సన్నిహితంగా గడిపిన కొందరు వ్యక్తులు మరణించిన తర్వాత నాకిలాంటి అనుభవం కలిగింది. అంతే కాక, పలువురికి ఒకేసారి ఇల్లా జరిగింది. మనకు కలిగే అనుభవం ఇలాంటిది కాదు. నేను

చెబుతున్న అనుభవం మనలో పలువురికి కలుగుతుంది, అనేకులకు. మృతుడు మన ప్రక్కనే ఉన్నాడని మనకు చాలాసార్లు అనిపిస్తుంది నేను దీన్ని గురించి చెప్పడం లేదు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** దీన్ని దృవీకరించగలం. ఇక్కడ అపోస్తలులందరు, యేసును చూసిన ప్రజలందరూ దుఃఖంలో ఉన్నారని నాస్తికులు చెబుతున్నారు. కనుక దిక దుఃఖం వలన వారికందరికీ ఒకే దర్శనం కలిగిందన్నారు.

**డా. డారెల్ బోక్:** ఆహ్, సరే ఐతే!

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** ఐతే, ఈ సంగతులను వ్రాసిన అపోస్తలుడు పౌలు వేరే పనులు చేస్తున్నాడు, ఎందుకని?

**డా. డారెల్ బోక్:** అతడు దుఃఖించడం లేదు. క్రీస్తు సంఘాన్ని ఎదురిస్తున్నాడు. సంఘాన్ని హింసిస్తున్నాడు, సంఘంతోటి పోరాడుతున్నాడు. యేసు చనిపోయాడని అతడు పూర్తిగా నమ్మాడు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** క్రైస్తవులను చంపుతున్నాడు.

**డా. డారెల్ బోక్:** అది నిజం. ఈ వృత్తంలో అతన్ని చేర్చలేము. పౌలు, అనేక అంశాలలో ఈ చర్చలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాడు. ప్రారంభంలో ఇతడు క్రీస్తు సంఘాన్ని హింసించాడు. ఆ తరువాత మనిషి మొత్తంగా మారిపోయాడు. మనం ఈనాడు అనుసరిస్తున్న క్రైస్తవ సిద్ధాంతానికి ఆధారమైన క్రొత్త నిబంధన గ్రంధంలో ఎక్కువ పుస్తకాలను వ్రాసినది ఈ అపోస్తులుడు పౌలే. ఈ సంఘటనల కాలంలో అతడు జీవించాడు, అనేక దేశాలకు సువార్తను తీసుకు వెళ్లి ప్రజలకు బోధించాడు. పౌలు ఇక్కడ చాలా ముఖ్యమైన వ్యక్తి. మొదట క్రైస్తవులను హింసించిన వాడు గనుక ఇతని బోధలు నిరూపితమైనవి.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** ఊ. యేసుకు దగ్గరగా సన్నిహితంగా ఉన్న వ్యక్తి, ఆయన సోదరుడు యాకోబు - ఇతడు యేసు జీవించిన రోజులలో ఆయనను నమ్మలేదు. మరి, మీ సహోదరుడు దేవుడని మీరు ఇతరులను ఏవిదంగా నమ్మించగలరు?

**డా. డారెల్ బోక్:** నిజమే. ఇది చాలా మంచి ప్రశ్న. వాస్తవంగా, దీనిని లోతుగా ఆలోచించిచూస్తే, అక్కడ పన్నెండుగురు శిష్యులు కలిసి ఒకే మాట చెప్పాలనుకున్నారని, ఇదంతా కల్పిత కదయని - ఆకాలపు ఆది సంఘం ఎక్కువ ఒత్తిడిలో ఉన్నందు వలన, ఆ శిష్యులు దాన్ని నిరూపించేందుకు ఈ విధంగా కధలు కల్పించారనే వాదంకూడా ఉన్నది. ఐతే అన్నిటిలో ఉత్తమమైన వివరణ యేసు పునరుత్థానమని మనం గమనించాలి. ఈ విధంగా చెప్పే ప్రజల పైన నాకు జాలి ఉన్నది. అద్భుతాలు సాధారణంగా జరగవు. ఇది ఒక్కటి మాత్రమే మినహాయింపు. చరిత్రలో ఇలాంటి అద్భుతాలు సాధరణంగా జరగవు. అదంతా బాగుంది. క్రొత్త నిబంధన కూడా ఈ సంగతి తెలుసు నని నేను తలుస్తున్నాను. దీన్ని ఎలా చూపిస్తున్నదంటే, పునరుత్థానుడైన యేసు కనిపించాడని చెప్పగానే పరజలలోని నాయకులు, సంఘంలో నాయకులు, లేచి ఈ మాట చెప్పలేదు "హా, ఔను, ఆయన యేసే, మేము తెలుసు కున్నాము"

వారు మామూలుగానే స్పందించారు. వారు పరిపూర్ణ ఆధునిక వాదులని చెబుతున్నాను. సమాధిలో ఎవ్వరూ లేరని స్త్రీలు, శిష్యులకు చెప్పినప్పుడు వరిలాగాన్నారు, "ఇటీవల మీరు ఒత్తిడిలో ఉన్నారు. యేసు సిలువ శిక్ష తర్వత కలిగిన ఒత్తిడి అది. కనుక వారు అనుమానంతో స్పందించారు". గాయాలను త్కితే గాని నేను నమ్మనని తోమా చెప్పాడు. వరు అనుంనించే స్థితిలోనే ఉన్నారు. దాన్ని తొలగించే సంగతి ఏదో ఇక్కడ ఉన్నది.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** కాలేజీలో ప్రొఫెసర్లు "ఔను, శిష్యులు దీనిని కల్పించి చెప్పారు. ఇది కేవలం కట్టుకథ" అంటారు. దార్రేల్ చక్కని ఉదాహరణనిస్తున్నాడు. మదటి శతాబ్దంలో మీరు అడ్వర్టైజింగులా ఉండి, ఇలంటి కథను కల్పించి చెప్పినట్లైతే, అనేక సమస్యల్ని, సవాళ్ళను ఎదుర్కోవలసి వచ్చేది. అవేమిటో చెప్పండి.

**డా. డారెల్ బోక్:** మా కూడికను, నిరీక్షణను సజీవంగా ఉంచుకుందామనాలి. మెస్సయ్య చనిపోయాడు. సమాధిలో ఉన్నాడు. ఐతే కల్పించి చెప్పబడినదైన ఈ కథ ప్రకారం, యేసు చనిపోయిన సమాధిలోనే యుంటాడు. మనం యేసు సందేశాన్ని సజీవంగా ఉంచాలని కోరుతున్నాం కనుక, వారు ఏంచేసి ఉండాలంటే, కొన్ని మంచి సంగతుల్ని చెప్పిన నీతి బోధకునిగా ఆయనను చూపించి, ఆయన చేనిపోయి తిరిగి లేచాడని చెప్పకుండా అలాగే వదిలిపేసి, ఆయన ఉపదేశాలను మాత్రం ప్రజలకు బోధించి ఉండాల్సింది. ఐతే అలా జరగలేదు గనుక వారు ఆ సంగతి చెప్పలేదని తలుస్తున్నాను. ఆలోచించండి, ఇది కట్టుకథ ఐతే, మనం దీనిని నమ్మాలని వారంటున్నారు? చెయ్యెత్తి చెబుతారు, "మంచి ఆలోచన ఉన్నది పునరుత్థానుడయ్యాడని కథ చెప్పదు" (ఆయన సజీవునిగా వస్తాడు)

ఈ కష్టమైన ఆలోచనను అంగీకరించేలా చేస్తాం - ఆనాటి యూదా ప్రజలలో ఎవరో కొద్దిమంది తప్ప, యేసు క్రీస్తు మృతులలో నుండి లేచాడని చెబితే, మిగిలిన వారెవ్వరూ నమ్మరు. ఈ కష్టమైన ఆలోచనను అంగీకరింప జేస్తాం. మొదట ఈ విషంలో స్త్రీలను సాక్షులుగా తీసుకొచ్చి నిలబెడతాం. పునరుత్థానం జరిగిందని చెప్పివారు అందర్నీ నమ్మిస్తారు. ఒకేఒక సమస్య ఏమిటంటే మొదటి శతాబ్దంలో స్త్రీల సాక్ష్యాలను న్యాయస్థానాలలో ఎవ్వరూ అంగీకరించే వారు కాదు. లైంగిక నేరాలకు తప్ప మిగతా వాటికీ వారు సాక్ష్యమివ్వడానికి వీల్లేదు. మీరీ కష్టమైన లోచనను చెప్పాలి. దీన్ని గురించి వాదించేందుకు ఒక న్యాయవాది కావలి, దీనిలో సాక్షులుగా స్త్రీలను తీసుకొచ్చి ముంది నిలబెట్టి వాదనను ప్రరంబించాలి. చాల కష్టం.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** సరే, పెతురును గురించి రంగంలోకి దిగి దేన్నైనా కల్పించి చెప్పవచ్చు కదా?

**డా. డారెల్ బోక్:** నిజమే, పేతురు లేక అపోస్తలు లెవ్వరైనా వివిధ రకాల వ్యక్తుల్ని వారు వాడుకుని యుండొచ్చు. ఇక్కడ మరొక సమస్య ఉన్నది. ఇక్కడున్న మరొక సమస్య ఏమిటంటే, మునుపు ఎన్నడూ మెస్సయ్య మృతులలో నుండి పైకి లేపబడలేదు. నిజానికి మెస్సయ్య సిలువ వేయబడతాడని ఆ ప్రజలు అనుకోలేదు. వారు సిలువ శిక్షను ఏడు చూడలేదు. వారు యెషయా 53ను అల చదువ లేదు. కనుక, ఇక్కడ వారు గెలుపు కోసం జరుగని పూర్వ సంభవాన్ని ఉదాహరణగా చూపిస్తూ వాదిస్తున్నారు. "చూడండి, యేసు తను మెస్సయ్యనని ప్రకటించుకోలేదు. తాను మెస్సయ్యనని ఆయన తలంచ లేదు. శిష్యులు ఆయన్ను మెస్సయ్య చేశారనేవారికి

జవాబుగా ఇలా చెప్పాలి". లేదు. యేసు చేసిన పనులలో ఉన్న ఏదో ఒరవడి వలన యేసు క్రీస్తే మెస్సయ్య అని ప్రజలు తలంచారు. ఆయన మృతులలోంచి లేచాడని వారు నమ్మారంటే అక్కడ ఏదో జరిగి ఉండాలి, వారు శూన్యంగా ఉన్న సమాధిని చూసి ఉండాలి. ప్రారంభంనుండే ఆ స్త్రీలు యేసు క్రీస్తు శరీరంలేని ఆ శూన్య సమాధివద్ద ఉండాలి. ఎందుకంటే వారీ కథను కల్పిస్తున్నట్లైతే స్త్రీలను సమాధివద్ద పెట్టి ఉండరు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** నిజమే, ఇప్పుడు మీరు మనకు మిగిలి ఉన్న సమయంలో క్రైస్తవ్యంలో కొన్ని సంగతులు హేతుబద్ద మైనవనీ ఇదే తగిన జవాబని, ఇదే కచ్చితమైన సాక్ష్యాదారమని, ఎందుకు నమ్ముతున్నమో మీ విద్యార్ధులకు ఎలా వివరిస్త్రో చెప్పండి. ఈ సిద్ధాంతం సత్యానికి దూరమైనది కాదు. ప్రతిపాదించబడిన ఉత్తమ వివరణలకు ఇది అనుగుణ్యంగా ఉన్నది మీరు ఇంకేమైనా చెప్పారా?

**డా. డారెల్ బోక్:** ఔను. లభించిన వివరణలలో ఇది నిజంగానే ఉత్తమమైనది. దీనికి మించి ఆధారంగా, మనం కొందరు యేసు శిష్యులను గురించి చెప్పుకోవచ్చు. పౌలు, యాకోబు, పెతురులను గురించి చెప్పుకోవచ్చు. వీరు పూర్తిగా మారిపోవడం చూస్తున్నాము. సిలువ శిక్షకు ముందు పేతురు, తనకు యేసు తెలుసునని చెప్పలేక పోయాడు. సిలువ శిక్షతర్వాత పేతురు, ప్రాణాలకు తెగించి సువార్త ప్రకటించాడు. కనుక, మనం వెళ్తున్న దారిని ఇది చూపిస్తుంది.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** మనం చేసిన ప్రోగ్రాముల్ని సంగ్రహంగా చెప్పండి. యేసును గురించి మనం చెబుతున్న సమాచారం సువార్తను గురించిన సందేశం, విద్యార్ధులకు నమ్మకాన్ని కలిగించాలి, లేఖనం లభించిన విధానం గురించీ పునరుత్థానం గురించీ చెప్పండి.

**డా. డారెల్ బోక్:** ప్రధాన వేదాంత మనేది ప్రారంభదశనుండి ఉన్నాడని మేము గట్టిగా వాదిస్తూ బోధిస్తున్నాము. ఆది సాక్ష్యాలన్నిట్లో అది కనిపిస్తుంది. ఆది సాక్ష్యులు, వారి సిద్దాత పరమైన కధనాలతో వారి పాటలతో, వారి సంస్కారాలతో, సంఘటనలు జరిగిన కాలానికి అవి వ్రాయబడిన కాలానికి, మధ్యన ఉన్న విరామాన్ని కచ్చితంగా తెలుపు తున్నారు. వారికి, ఒకర్తో, ఒకరికి సంబంధం ఉన్నది. యేసు పరిచర్య, అపోస్తలుల బోధలు అక్కడ కలుసుకుంటున్నాయి. దీన్నే మేము చెబుతున్నాము. ఇది నమ్మదగిన వివరణ. ఔను కొన్ని సంగతుల్ని నొక్కి చెప్పడం వలన లెఖనమ్లొ కొన్ని మార్పులు తెలుస్తున్నాయి. యేసు చెప్పిన మాటలలోని అంతరార్ధం అన్ని దిశలకు పాకి, లోతైన భావం కలిగి ఉండుటయే దీనికి కారణం.

కనుక, మొదటి శతాబ్దంలో ఆది సంఘం, ప్రధాన సువార్త సందేశాన్ని దేవుని వాక్యమని ప్రకటించిందని మేము చెబుతున్నాము. ఈ సందేశాన్నే అవిశ్వాసులు బోధించారు. దేవుని వద్ద నుండి నేరుగా వచ్చిన ఈ శుభసందేశం, యేసు క్రీస్తు ద్వారా మీరు దేవునితోటి సంబంధంలోకి రాగలరని చెబుతున్నది, యేసుక్రీస్తు ద్వారా ఆయన మీకు క్షమాపణ నందించి సహాయపాడగలడు. కేవలం పాప క్షమాపనయే కాదు, దైవాత్మ మూలంగా ఆయన మాకిచ్చే శక్తి ద్వారా, మీరు తండ్రిని అందుకోవడానికి వీలుపడుతుంది. మీరు దేవునితో నిత్యకాలానికి కలుసుకుని నిత్యజీవాన్ని

అందుకోగలరు. నిత్యజీవం కేవలం దీర్ఘకాలం మాత్రమె కాదు. ఎంతో ఉత్తమమైన కాలం నిత్యుడగు తండ్రి వద్ద నుండి వస్తుంది. మీరు సహవాసంలో మళ్ళీ కలిసి మళ్ళీ సృష్టిలోకి దేవుడు రూపొందించిన విధంగా రాగలరు. ఆదిసంఘు, దేవుని వాక్యమని చెప్పిన సువార్తలోని ముఖ్యమైన సందేశం. ముఖ్యమైన అంశం ఇదే.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** ఊ. ఈ కార్యక్రమాన్ని చూస్తున్న ప్రజలకు ఇది చాలా ముఖ్యమైనది. క్రైస్తవునిగా ఉండమని యాదాలాపంగా నిర్ణయించుకోలేరు. మీ అంతట మీరు క్రైస్తవునిగా మారిపోలేరు. దీన్ని మీరే ఉత్పత్తి చేయలేరు. ఇది దేవుని వరం. అద్భుతరీతిగా మీ జీవితాన్ని మార్చే యేసు క్రీస్తు వద్దకు మీరు రావాలి. ఆయన నిన్ను మార్చి నీ మునుపటి జీవితం కంటే వ్యత్యాసంగా జీవించేందుకు నీకు శక్తినిస్తాడు.

**డా. డారెల్ బోక్:** ఇక్కడ ఆసక్తికరమైన అంశమేమిటంటే, విశ్వాసంలోపల వినయం దాగి యున్నది. నేను స్వశక్తితో సంపాదించుకోలేని దానిని దేవుడు నకు ఇచ్చి సహాయ పడతాడని నమ్ముతున్నాను. కనుక విశ్వాసంలోపల వినయమున్నది. ప్రభువు యెడల బాధ్యతా యుతంగా ప్రవర్తించడానికి అది మనల్ని సిద్ధపరుస్తుంది. కనుక విశ్వాసంలోపల నమ్మకమే కాకుండా - ఈ పదానికి మనం అధిక ప్రాధాన్యత నిస్తున్నాం - కారణం విశ్వాసమనగ అదే - నమ్మకం. ఐతే, ఆ నమ్మకాన్ని మించి, నా ఆత్మీయాభివృద్ధిని నీ చేతుల్లో పెడుతున్నానని" తండ్రితో చెప్పే వినయం ఉన్నది.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** ఊ, ప్రజలారా! మీకు పదిహేను ఏళ్ళయినా, పాతికేల్లయినా, యాభై ఏళ్ళయినా, ఎనభై ఏళ్ళయినా, మీరు జీవితంలో ఏవయసులో ఉన్ననూ యేసు ఆయన చెప్పిన వ్యక్తియేనని సాక్ష్యం తెలుపుతున్నది. యేసు నిజంగా మృతులలోంచి లేచాడు. ఇప్పుడు సజీవుడు. ఆయన ఈ లోక్ రక్షకునిగా నిన్ను రక్షించ దలచాడు. జీవితంలో ఎప్పుడో ఒకప్పుడు ఆయన్ను గురించి తలంచాలి. నీ రక్షకునిగా ఆహ్వానిస్తావా లేదా అనేది నిర్ణయించు కోవాలి. నిన్ను మార్చమని నీ పాపాల్ని క్షమించమని అడుగుతావా? నీవే నిర్ణయించుకోవాలి. ఇప్పుడే నిర్ణయించు కుంతావని ఆశిస్తున్నాను. ప్రజలారా, కార్యక్రమముల నన్నిటినీ చూసి వివరాలను తెలుసుకోడానికి, చూస్తూనే ఉండండి, వినండి.

మరిన్ని కార్యక్రమాలను చూడటానికి మా ఉచిత

ది జాన్ ఆంకర్బర్గ్ షో app

"Pray to accept Jesus Christ" @JAshow.org ను చేసుకోండి.

కాపీరైట్ 2015 ATRI.